ANDHRA JYOTHI

5 APR 2020

## నేటి నుంచి ఉచితంగా కూరగాయల పంపిణి

యానాం, ఏప్రిల్ 3: యానాంలోని వృద్ధాశ్రమం ద్వారా పేద కుటుంబాలకు ఉచితంగా కాయగూరలు పంపిణీ చేస్తామని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. రోజుకు ఆరు వేల కుటుంబాలకు చొప్పున మూడు రోజులు అందజేస్తామన్నారు. కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళదుంపలు, దొండకాయలు, అర కిలో వంకాయలు, పావు కిలో పచ్చిమిర్చి, ఒక ఆనబకాయ ప్యాకింగ్ చేసి ఇస్తామన్నారు. ఇప్పటి వరకు యానాంలో ఒక్కటి కూడా కరోనా పాజిటివ్ కేసు నమోదు కాలేదన్నారు.

ENADU

5 APR 2020

## పరిశీలన తర్వాతే రాకపోకలకు అనుమతి

**యానాం:** కరోనా విస్తృతి నేపథ్యంలో సరిహద్దులన్నీ మూసేసి యానాంలోకి వచ్చివెళ్లేందుకు రెండు ప్రవేశ మార్గాలను మాత్రమే ఉంచారు. పరిపాలనాధికారి శివరాజ్ మీనా పరిశీలన తర్వాతే అనుమతి ఇస్తున్నారు. ప్రస్తుతం హోం క్వారంటైన్‌లో 275 మంది, ప్రభుత్వ క్వారంటైన్ హోంలో 10 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు.

PRAJA SAKTHI

5 APR 2020

యానాంలో నియోజకవర్గంలో స్వచ్ఛంద సేవా సంస్థ ఓల్డేజ్ హోమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు స్థానిక ఓల్డేజ్ హోమ్ స్వచ్ఛంద సేవా సంస్థలో సుమారు 250 మంది సిబ్బంది ప్రతిరోజు వాడవాడలా శుభ్రం చేస్తున్నారు. పలు రసాయనాలను స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గ్రామాల్లో పిచికారి చేసేందుకు 2 స్ప్రే మిషన్లను కొనుగోలు చేశారు.



యానాంలో పిచికారీ చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

SAKSHI

5 APR 2020

యానాం: స్థానిక యర్రా గార్డెన్స్‌లో 250 కూలిలకు వ్యాపారవేత్త చెరికూరి రామకృష్ణంరాజు బియ్యాన్ని పంపిణీ చేశారు.